క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



ఎల్ఓసీ అందిస్తున్న సర్పంచ్ పరుశరాంరెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని అజ్జమర్రి సర్పంచ్ పరుశరాంరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన చిలప్‌చెడ్ మండలం అజ్జమర్రి గ్రామానికి చెందిన వొన్నాపురం మొగులయ్యకు మంజూరైన చెక్కులకు సంబంధించిన ఎల్వోసీలను రూ.30వేలు, కొత్తకాపు అంతిరెడ్డికి సంబంధించి రూ.35వే లు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లయ్య, సత్యం పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పార్టీలో చేరిన నాయకులు

నిజాంపేట(మెదక్): నిజాంపేట మండల పరిధిలోని కె.వెంకటపూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం ఆమె స్వగృహంలో ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధ రాములు, కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అమరసేనా రెడ్డి, దయాకర్, స్వామి, రాజేందర్, రవి, బైండ్ల నందు, కాస అనిల్, రాజు, పెద్ద రాజు, వెంకట్, సోమన్న సుధాకర్, అక్కల దుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి



ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని కలిసిన వడియారం రజకసంఘం నాయకులు

చేగుంట(తూప్రాన్): వడియారం రజకసంఘం సభ్యులు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసి కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ సానుకూలంగా స్పందించారన్నారు. ఎంపీని కలిసిన వారిలో జీవన్‌రెడ్డి, రజకసంఘం నాయకులు యాదగిరి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

డివైడర్‌పై ముళ్ల చెట్టు



అల్లాదుర్గం(మెదక్): జాతీయ రహదారుల వెంట అందమైన పూల చెట్లు, రకరకాల మొక్కలను పెంచుతారు. కానీ కొత్తగా నిర్మించిన రహదారి మధ్యలో డివైడర్‌లో అందమైన పూల మొక్కలు పెంచడం చూస్తాం. కానీ అధికారుల నిర్లక్ష్యంతో జాతీయ రహదారిపై తుమ్మ ముళ్ల మొక్క పెరుగుతుంది. దాన్ని తొలగించే వారు లేరు. కుసంబీనగర్(పల్లెగడ్డ) శివారులో ముళ్ల కొమ్మలు రోడ్డుపైకి వస్తున్నాయి. అవీ ద్విచక్ర వాహనదారులకు తాకడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. రోజూ మొక్కల నిర్వహణ చేపడుతున్న సిబ్బంది ముళ్ల చెట్టుకు సహితం నీళ్ల పోస్తుండటం గమనార్హం.

కరాటేలో ప్రతిభ



బెల్టులతో విద్యార్థులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు కరాటే గ్రేడింగ్ పోటీల్లో పాల్గొని 11 మంది బ్లాక్ బెల్ట్ సాధించారు. ఆదివారం బ్లాక్ బెల్ట్, ఇతర గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులకు డైనమిక్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా నిర్వాహకులు అందజేశారు. బాలరాజు, మనోజ్, భానుప్రసాద్, గోవర్ధన్, మధుకుమార్, కిరణ్, సాయిప్రణవి, శ్రావణ్‌కుమార్, సిరిని, ప్రేక్షిత, ప్రమోద్‌లు బ్లాక్ బెల్ట్‌లను అందుకున్నారు. గ్రేడ్‌లు సాధించిన 60 మంది విద్యార్థులకు సైతం బెల్ట్‌లను ప్రదానం చేశారు.

ఆదర్శంగా నర్సంపల్లి పెద్దతండా



నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనం

రామాయంపేట(మెదక్): నర్సంపల్లి పెద్ద తండా పంచాయతీ అభివృద్ధి పథంలో శరవేగంగా దూసుకపోతుంది. కొత్త పంచాయతీగా ఆవిర్భవించిన నాలుగేళ్లలోపే ఇతర పంచాయతీలకు దీటుగా తయారైంది. నిధుల కొరతతో ఎంతమాత్రం అభివృద్ధి సాధ్యం కాదని అనుకున్నవారంతా తండాలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రశంసిస్తున్నారు. సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధతోనే సాధ్యపడిందని తండావాసులు వాపోతున్నారు. ఈ నాలుగేళ్లలోనే రూ. కోటిన్నరకు పైగా నిధులను మంజూరు చేయించి తండాలో వివిధ అభివృద్ధి పనులు నిర్వహించారు. సిమెంటు రహదారులు, మురుగుకాలువల నిర్మాణం, గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, శ్మశానవాటిక, పార్కు, డంప్‌యార్డులు వంటి పనులు చేపట్టారు. దీంతో పాటు ప్రాథమిక పాఠశాలను మన ఊరు–మన బడి పథకం కింద ఎంపిక చేయడంతో దాన్ని కార్పొరేట్ పాఠశాలను తలపించే విధంగా తయారు చేసుకున్నారు.



ముస్తాబైన పాఠశాల భవనం

తండాలో అభివృద్ధి పనులు ఇలా

- రూ.20 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణం
- రూ.45 లక్షలతో సిమెంటు రహదారులు మురుగుకాల్వ నిర్మాణం
- మన ఊరు–మన బడి పథకంకింద రూ.25 లక్షలతో స్కూలు భవనం ఆధునీకరణ, ఫర్నీచర్, ఇతర సామగ్రి కొనుగోలు, కొనసాగుతున్న ప్రహరీ, మూత్రశాలల నిర్మాణ పనులు చేపట్టారు.
- రూ.10 లక్షలతో ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం
- రూ.15 లక్షలతో డంప్ యార్డు, శ్మశానవాటిక పనులు
- నర్సరీ, క్రీడా ప్రాంగణం ఏర్పాటు
- రూ.2 లక్షలతో పార్క్ నిర్మాణం
- ఇతరత్రా పనుల నిమిత్తం రూ.20లక్షల వరకు ఖర్చు చేశారు.

ఇబ్బందులు పడ్డాం



గతంలో ఏళ్లతరబడి తండా అభివృద్ధి జరుగక ఇబ్బందులు పడ్డాం. తండా పంచాయతీగా ఏర్పాటైన తరువాత అభివృద్ధి జరిగింది. ఏ తండాలో కూడా ఇంత అభివృద్ధి చూడలేదు. సర్పంచ్ బాగా పనిజేసిండు.

– మోతీరాం, పెద్దతండా

సర్పంచ్ చొరవతో..



ఇతర గ్రామాలకు ఆదర్శంగా తండాను మార్చుకున్నాం. చిన్న తండాలో రూ. కోటిన్నరకు పైగా అభివృద్ధి పనులు చేశాం. సర్పంచ్ చొరవతోనే ఇది సాధ్యపడింది. – కుమార్, పెద్దతండా

అందరి సహకారంతోనే..



ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డితో పాటు తండావాసుల సహకారంతోనే ఇది సాధ్యమైంది. జిల్లాలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైనందుకు సంతోషంగా ఉంది. దీంతో ఇంకా మరిన్ని అభివృద్ధి పనులు చేయడానికి ప్రోత్సాహం లభించినట్టయింది.

– చత్రియా నాయక్, సర్పంచ్

మల్లం చెరువు కట్టపై వ్యర్థాల తొలగింపు



వ్యర్థాలు తొలగించిన దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

మెదక్ మున్సిపాలిటీ: సాక్షి కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించి మల్లం చెరువు కట్టపై వ్యర్థాలు తొలగించారు. ఆదివారం 'కంపుకొడుతున్నాయి' శీర్షికన సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మెదక్ మున్సిపల్ అధికారులు స్పందించారు. మల్లం చెరువు కట్టపై పేరుకు పోయిన జంతు చర్మాలతోపాటు ఇతర చెత్తా చెదారాన్ని పూర్తిగా తొలగించి శుభ్రంచేశారు.

ముమ్మరంగా సీహెచ్‌సీ నిర్మాణ పనులు



కౌడిపల్లిలోని సీహెచ్‌సీ భవనం

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లిలో సీహెచ్‌సీ నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం పీహెచ్‌సీ భవనంలోనే ఇది కొనసాగుతుంది. సీహెచ్‌సీ నిర్మాణానికి 50పడకల భవనం మంజూరు చేయించారు. గతేడాది అక్టోబర్‌లో ఎమ్మెల్యే పనులకు శంకుస్థాపన చేశారు. ఓపీ, ఎమర్జెన్సీ ఓపీ, ల్యాబ్, లేబర్‌రూం, రెండు ఆపరేషన్ థియేటర్లు, రెండు స్టోర్‌రూంలు, టాయిలెట్స్ నిర్మించనున్నారు. ఆసుపత్రి చుట్టూ అంబులెన్స్, ఫైరింజన్ వెళ్లేలా సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోనున్నట్లు ఏఈ మహేష్ తెలిపారు. ఈ ఏడాది నవంబర్ నాటికి పూర్తి చేయలన్న లక్ష్యంతో పనులు నిర్వహిస్తున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



కౌడిపల్లి : తునికి నల్లపోచమ్మదేవిని దర్శించుకుంటున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్ మండలంలోని శ్రీ చాముండేశ్వరీ అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ అర్చకులు పేర్కొన్నారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఒడిబియ్యంతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు వితరణ చేశారు.

నల్లపోచమ్మదేవి ఆలయంలో

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి శ్రీ నల్లపోచమ్మదేవి ఆలయంలో ఆదివారం వివిధ జిల్లాలనుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు శివప్ప, రాజేశ్ పంచామృతాభిషేకం నిర్వహించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు బోనాలు సమర్పించడంతోపాటు ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. కొందరు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

ఆర్థిక సాయం



సాయం అందిస్తున్న జెడ్పీటీసీ

శివ్వంపేట(నర్సాపూర్): అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు మెరుగైన వైద్య చికిత్సకు కృషి చేస్తానని జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా అన్నారు. ఆదివారం శివ్వంపేటకు చెందిన మియ్యాడి పెంటయ్య, అంతముల లక్ష్మీ, కంలాయగారి సురేష్‌లు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని వారిని పరామర్శించారు. రూ.5వేల సా యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, పోచగౌడ్, కొండల్, అశోక్, ఖాదీర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి



నిజాంపేటలో మాట్లాడుతున్న గడ్డం శ్రీనివాస్

కౌడిపల్లి(నర్సాపూర్): బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని తమిళనాడుకు చెందిన కోటీశ్వరన్ తెలిపారు. ఆదివారం కౌడిపల్లి మండలం మహ్మద్‌నగర్ ముంద్రాయిలో మేరా బూత్ సబస్ మజ్బూత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన హాజరై పార్టీ అనుబంధ సంఘాలను ఎంపిక చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికీ ప్రచారం చేయాలన్నారు. బూత్‌కమిటీ అధ్యక్షుడిగా దుర్గయ్యతో పాటు సందీప్, మహేష్, కిరణ్, నాగరాజు, లక్ష్మయ్య, యాదిగిరి, బాలాగౌడ్, క్రిష్ణ, నర్సింలు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, మైనార్టీ మోర్చ అధ్యక్షుడు మోమిన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గంలో..

అల్లాదుర్గం(మెదక్): బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అప్పాజీపల్లిలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. మోదీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేకు పథకాలు అమలు చేస్తున్నారని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బాలయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో రాములు, భూమయ్య, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట(మెదక్): నిజాంపేట మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి 9 సంవత్సరాలలో నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకపోవడానికి పార్లమెంట్, అసెంబ్లీ, మండల బూత్‌ల వారిగా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ హాజరౌవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి సుధాకర్, శ్రీనివాస్, నరేష్ మహంకాళి తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ పథకాలను ప్రజలకు వివరిస్తున్న నేతలు

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట(మెదక్): మెదక్ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి కోరారు. చిన్నశంకరంపేటలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో మహ సంపర్క్ అభియన్ కార్యక్రమంతో ఇంటింటికీ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పరిశీలకుడు ఎన్ఎల్ నాగరాజ్, మండల అధ్యక్షుడు పెద్ద పట్లోరి రాజు, దశరథం, సురేష్‌గౌడ్, మధు పాల్గొన్నారు.

కొల్చారంలో..

కొల్చారం(నర్సాపూర్): తమిళనాడుకు చెందిన నాయకురాలు జయంతి కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అమలు చేస్తునటువంటి పథకాలు, రాష్ట్ర అభివద్ధికి కేంద్రం ఇస్తున్న నిధులపై ప్రజలకు తెలిసేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. మండల అధ్యక్షుడు దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, మెదక్ జిల్లా ఐటీ సోషల్ మీడియా కో కన్వీనర్ భాస్కర్, బూత్ అధ్యక్షుడు అనిల్, సంతోష్, కార్యకర్తలు భూమేష్, సజన్, హరీష్, నవీన్, కిట్టు గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, చక్రధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

శాకంబరిగా దుర్గా మాత



ప్రత్యేక అలంకరణలో దుర్గామాత

పాపన్నపేట(మెదక్): ఆషాడ మాసం పురస్కరించుకుని ఆదివారం వన దుర్గామాతను శాకంబరిగా అలంకరించారు. పూజారులు శంకరశర్మ, పార్థవ శర్మలు అమ్మవారికి రకరకాల కూరగాయలతో తీర్చిదిద్దారు. పచ్చిమిర్చి, సోరకాయ, పొట్లకాయ, క్యారట్, బీట్‌రూట్, గుమ్మడికాయ, దోసకాయ, బెండకాయ, బీరకాయ, వంకాయలతో హారం తయారు చేసి అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దుర్గమ్మను దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. బోనాలు సమర్పించుకొని, ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈఓ శ్రీనివాస్, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

తూప్రాన్‌లో..

తూప్రాన్: ఇస్లాపూర్ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భవాని మాత శాకంబరిగా భక్తులకు ఆదివారం దర్శనమిచ్చింది. ఆలయ పూజారి శాలక ఆత్రేయశర్మ అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు. దీంతో భక్తులు పెద్ద సంఖ్యలో భవాని మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

చేనేత హస్తకళ మేళా ప్రారంభం

మెదక్ మున్సిపాలిటీ: రాష్ట్ర ప్రభుత్వం చేయుతనిస్తున్న చేనేత హస్తకళలను ప్రతీ ఒక్కరు ప్రోత్సహించాలని మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ అన్నారు. ఆదివారం భారత్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ, చేనేత వస్త్ర ప్రదర్శన కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, శ్రీ కిషన్ ఆర్కే, అభిలాష్ విజయ్ శేఖర్, ఆర్కే, రాహుల్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నేడు రామాయంపేట ఎంపీపీ సమావేశం

రామాయంపేట(మెదక్): రామాయంపేట మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఉమాదేవి తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతోపాటు సర్పంచులు, ఎంపీటీసీలు ఈ సమావేశానికి హాజరుకావాలని ఆమె సూచించారు.

◆ రేపు స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాలకు ఎంపిక

శివ్వంపేట(నర్సాపూర్): స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాలకు మంగళవారం ఎంపిక జరుగుతుందని ఎంఈఓ బుచ్చనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 4, 5వ తరగతుల్లో ప్రవేశాలు పొందేందుకు ఉదయం 10 గంటల నుంచి గోమారం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తారని చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9948313825, 9440402530 సంప్రందించాలని సూచించారు.

◆ కూచారం హరితవనంలో స్వచ్ఛభారత్

మనోహరాబాద్(తూప్రాన్): కూచారం హరితవనంలో నేచర్ ఐకాన్ యూత్ 272వ వారంలో భాగంగా ఆదివారం స్వచ్ఛభారత్ చేపట్టారు. ఈ సందర్భంగా హరితవనంలో పిచ్చి మొక్కలను తొలగించారు. మొక్కల పాదుల వద్ద శుభ్రం చేశారు. చెత్త చెదారాన్ని డంప్‌యార్డ్‌కు తరలించారు.

◆ వైభవంగా శ్రీ వేంకటేశ్వర కల్యాణం

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని బూర్గుపల్లిలో శ్రీ వేంకటేశ్వర కల్యాణ మహోత్సవం కనుల పండువగా సాగింది. ఆదివారం ఆలయంలో వార్షికోత్సవం నిర్వహించి, ఒడిబియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు.

◆ మాజీ సర్పంచ్‌కు నివాళులు

నర్సాపూర్: నర్సాపూర్ మాజీ సర్పంచ్ హన్మంతు నర్సింగ్‌రావు(85)కు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నివాళులు అర్పించారు. ఆదివారం ఆయన అంత్యక్రియలు పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం నర్సింగ్‌రావు తనయుడు నర్సాపూర్ టీడీపీ ఇన్‌చార్జ్ రమణరావును పరామర్శించారు. మాజీ సర్పంచ్ నర్సింగ్‌రావు అంత్యక్రియల్లో స్థానిక ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డితో పాటు ఆయా పార్టీల నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

◆ ముత్యాలమ్మకు బోనాలు

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట భాగిర్థిపల్లిలో ముత్యాలమ్మకు గ్రామస్తులు బోనాలు తీశారు. ఆదివారం రాత్రి నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘం అధ్యక్షుడు రెడ్డి రమేశ్ పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేటలోని శ్రీ రుక్మిణీవిఠలేశ్వర ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఉత్సవ విగ్రహాలను రథంలో ఏర్పాటు చేసి పురవీధులగుండా ఊరేగించారు. భక్తులు రథోత్సవంలో అధికసంఖ్యలో పాల్గొన్నారు. పురవీధుల్లో దారిపొడువునా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు వెంకటేశం, శ్రీహరి, సాయిరాం, ప్రవీణ్, రాజు, శ్రీనివాస్, దత్తు, హరికిషన్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.